తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | 16 | ఆదివారం 4.10. 2026 | పేజీలు :4 | వెల: 2

కరెంటుపై ఎల్‌నినో ఎఫెక్ట్?!

- రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం
- రికార్డు స్థాయిలో వినియోగం
- విద్యుత్‌కు అనూహ్య డిమాండ్
- కొందామన్నా దొరకని పరిస్థితి
- విద్యుత్ శాఖ నిర్లక్ష్యమేనా!
- వచ్చే రబీలో గడ్డు పరిస్థితి!!



హైదరాబాద్ సూర్యోదయ వార్త

సాధారణంగా వర్షాకాలంలో తెలంగాణ రోజువారీ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 12 వేల నుంచి 15 వేల మెగావాట్లలోపే నమోదవుతుంది. కానీ ఈ ఏడాది వానలు లేకపోవడంతో పంటల సాగు కోసం 20 లక్షల వ్యవసాయ బోర్లపై ఆధారపడటం, గృహావసరాలకు ఏసీల వాడకం విపరీతంగా పెరగడం, పరిశ్రమల అవసరాలు తోడై డిమాండ్ ఆకాశాన్నంటుతోంది.

ఆసియా క్రీడల్లో భారత్ జోరు

- 21 స్వర్ణాలు సహా 85 పతకాలు
- 4వ స్థానంలో నిలిచిన భారత్
- చివరిరోజూ భారత్ పథకాల పంట
- హాకీలోనూ 'డబుల్ గోల్డ్' కైవశం
- పురుషుల స్వర్ణం కూడా కైవసం
- ఫైనల్‌లో మలేషియాపై విజయం
- ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు



హైదరాబాద్ సూర్యోదయ వార్త

రెండు రోజుల క్రితం పతకాల పట్టికలో భారత్ టాప్-10లో కూడా లేదు. తర్వాత పుంజుకొని టాప్-5లోకి దూసుకొచ్చింది. ఆరంభంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. వరుసగా స్వర్ణాలు సాధిస్తూ పతకాల వేటలో కొత్త ఊపు తీసుకొచ్చారు. హాకీ, క్రికెట్ నుంచి ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ వరకు సత్తా చాటారు. మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని 4వ స్థానంతో ముగించారు. కొన్ని విభాగాల్లో నిరాశ ఎదురైనా.. మరికొన్ని క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఒడుదొడుకులతో సాగింది. గురువారం నాటికి ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉన్నాయి. పతకాల పట్టికలో టాప్-10 కింద నిలిచింది.



దేశంలో జరిగినవన్నీ
అక్రమ ఎన్నికలే

- ఈవీఎంల పార్టిగా దుర్వినియోగం జరిగింది
- లోక్‌సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి
- మోదీ, అమిత్ షా అక్రమంగా పదవుల్లో ఉన్నారు
- కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

హైదరాబాద్ సూర్యోదయ వార్త

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు.



హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తా

- తుంగతుర్తి నియోజకవర్గానికి మారను
- మారుతున్నాననే వదంతులు నమ్మొద్దు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, అక్టోబర్ 03(ప్రజా సాక్షి):

తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

క్వాలిటీ, క్వాంటిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి

- గురుకులాల్లో విద్యా ప్రమాణాలతో మౌలిక వసతుల బలోపేతం
- యూనిఫార్మ్‌లు, షూస్, పుస్తకాలు సకాలంలో అందాలి
- శానిటేషన్, భద్రత, తాగునీరు, వంటశాలలపై ప్రత్యేక దృష్టి
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ



హైదరాబాద్ సూర్యోదయ వార్త

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ గురుకులాలు, సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫార్మ్‌లు, షూస్, పుస్తకాలు తదితర వస్తువులు అలస్యం లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం గురుకులాలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లోద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

రేవంత్ రెడ్డి కుటుంబం వ్యాపారాలు పెరిగినయి..

తప్పని నిరూపిస్తే మరోసారి ప్రెస్‌మీట్ పెట్టి కేటీఆర్ హోటల్ గురించి అఫిడవిట్‌లో పెట్టారు

బీఆర్ ఎస్ నేత మన్నె క్రిశాంక్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ సూర్యోదయ వార్త



మా దగ్గరున్న వివరాలన్నీ మీకు పోస్ట్ ద్వారా మీమీ కార్యాలయాలకు పంపిస్తం.. కేంద్రంలో ఉన్న బీజేపీ నాయకత్వానికి దమ్ముంటే రేవంత్ మెడికోవర్ అంశంపై విచారణ చేపట్టాలని బీఆర్ ఎస్ మన్నెక్రిశాంక్ సవాల్ విసిరారు.

ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

- ఆస్పత్రులలో సిబ్బంది కొరత లేకుండా చూడాలి
- సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలి
- అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి
- ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- సౌకర్యాల కల్పనపై అధికారులకు సీఎం దిశానిర్దేశం



హైదరాబాద్ సూర్యోదయ వార్త

రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శనివారం సీఎంవో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం,పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను మొదలు పెట్టాలని, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికారాలను కొనుగోలు చేసి, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

తీవ్ర ఒత్తిడి

- ముస్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు
- అంతా బాగుందనుకుంటే ప్రమాదమే
- ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు తప్పవు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



మెట్రో, ఆర్టీసీలో ప్రయాణించిన భట్టి, పొన్నం



- కామన్ పాస్‌తో సులభ ప్రయాణం
- ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యం..
- మెట్రో--ఆర్టీసీ అనుసంధానానికి శ్రీకారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
- బస్సులోనూ ప్రయాణికులతో భట్టి ముచ్చట
- ప్రజా రవాణాను బలోపేతం చేస్తాం: పొన్నం

హైదరాబాద్ సూర్యోదయ వార్త

హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మెట్రో రైలు, టీజీఎస్‌ఆర్టీసీ బస్సు సేవలను అనుసంధానం చేస్తూ ప్రవేశపెట్టిన ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ ద్వారా ప్రయాణికులకు ఒకే పాస్‌తో మరింత సులభంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కల్పించింది. ఈ సౌకర్యం అమలు తీరును స్వయంగా పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్, అధికారులు కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించారు.

సీతాఫలాలపై ఎల్ నీనో ప్రభావం...!

ములుగు. అక్టోబర్ 03(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)



ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీతాఫలాల కొరత కనిపిస్తుంది. సాధారణంగా వినాయక చవితి అనంతరం రహదారుల వెంట సీతాఫలాల బండ్లు దర్శనమిస్తాయి. ములుగు జిల్లాలోని ములుగు. వెంకటాపూర్ . గోవిందరావుపేట. తాడ్వాయి . మండలాల నుంచి వరంగల్ హనుమకొండ నగరాలకు సీతాఫలాలు మార్కెట్ కి వస్తుంటాయి. అయితే ఈసారి ఎల్ నీనో ప్రభావంతో చెట్లకు కాయలు తక్కువగా ఉన్నాయని రైతులు చెప్తున్నారు. దీంతో సీతాఫలాలకు మార్కెట్లో ధర పలికే అవకాశం ఉంది...

మేడారం మార్గంలో బయటపడిన విగ్రహం..!

తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 03(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్. మేడారం మార్గంలోనే చింతల్ క్రాస్ వద్ద కాలువలో ఓ విగ్రహం కనిపించింది. నీటిలో సగం వరకు కనిపించడంతో స్థానికులు. ప్రయాణికులు. ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఇది పురాతన విగ్రహము . లేక ఇటీవల అక్కడ ఎవరైనా వచ్చారా అనే చర్చ సాగుతుంది. అధికారులు పరిశీలించి పూర్తి వివరాలు తెలపాల్సి ఉంది...

గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

- **సీసీ రోడ్ల కు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన..**
- **లింగాల గ్రామ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్. , గ్రామస్థులు**
- **సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్..**





తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 03(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి..

ములుగు జిల్లా తాడ్వాయి మండలం , లింగాల గ్రామ పంచాయతీ కి 10 సీసీ రోడ్ల కు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన లింగాల గ్రామ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి మంత్రీ సీతక్క గారితోనే సాధ్యం అనీ 10 సీసీ రోడ్లు మంజూరు అవ్వగా అందులో 7 సీసీ రోడ్లు లింగాల గ్రామానికి , 3 కోడిశాల గ్రామానికి మంజూరు అయ్యాయని తెలిపారు , మంత్రీ సీతక్క కు ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు..శ్రీఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు చెన్నూరి సతీష్ , మాజీ సర్పంచ్ ఊకె మౌనిక - నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు....

మిషన్ భగీరథ ట్యాంకులు నిరుపయోగం..!

- **ఏడాది కాలంగా నీరు లేక అవస్థలు**
- **ట్యాంకుల్లో కప్పలు, చెత్తాచెదారం..**
- **కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా? అధికారుల నిర్లక్ష్యమా? గ్రామస్తుల ఆవేదన..**





వాజేడు, అక్టోబర్ 03(సూర్యోదయ వార్త

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని రాంపురం గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు ఏడాది కాలంగా నిరుపయోగంగా ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకుల ద్వారా తాగునీరు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అంతేకాకుండా ట్యాంకుల్లో కప్పలు, చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ ట్యాంకులు ఇలా నిరుపయోగంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ట్యాంకుల నిర్వహణలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా? లేక అధికారుల పర్యవేక్షణ లోపమా? అనే ప్రశ్నలు గ్రామస్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకులను శుభ్రపరిచి, వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు...

ప్రకృతి అందాలకు పర్యాటకుల జోరు..!

పర్యాటకులను ఆకట్టుకుంటున్న ములుగు జిల్లా పకృతి అందాలు..

ములుగు. అక్టోబర్ 03 (సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి)





ములుగు జిల్లాలో - పలు ప్రాంతాలు పచ్చని అడవులు. కొండలు. జలపాతాలతో జిల్లా పకృతి అందాల కు నిలయంగా నిలుస్తుంది. రామప్ప లక్నవరం. బొగత జలపాతం . మేడారం. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం. ఏటూరు నాగారం వన్యప్రాణి అభయారణ్యం . తాడ్వాయి అటవీ ప్రాంతాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి. ఆధ్యాత్మిక. చరిత్రక ప్రదేశాలను వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు ములుగు జిల్లాకు వస్తున్నారు. పర్యాటకుల రాకతో ములుగు జిల్లా సరికొత్త ఆకర్షణంగా మారింది..





1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి..!

ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకు కేటాయించాలి..

వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 03(సూర్యోదయ వార్త)



ములుగు (జిల్లా)వాజేడు మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల నాయకులు 5 అక్టోబర్ 2026న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడి,మహాధర్నా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహ మూర్తి, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఏట్టి రాజబాబు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులకు భూమి, హక్కులు, జీవనాధారాలను రక్షించేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేశారు.1/70 చట్టానికి విరుద్ధంగా ఆదివాసుల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే అక్రమంగా ఆక్రమణకు గురైన ఆదివాసీ భూములను గుర్తించి, చట్టపరమైన ప్రక్రియ ద్వారా తిరిగి ఆదివాసులకు అందించాలి. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో స్థానిక ఆదివాసీ యువతకు న్యాయం జరిగేలా నియామక నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి.ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ అవకాశాలు స్థానిక గిరిజన యువతకు అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.ప్రధాన డిమాండ్లు- 1/70 చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతంలో పటిష్టంగా అమలు చేయాలి.- 1/70కు విరుద్ధంగా జరిగిన భూముల బదలాయింపులు, ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలి.- అక్రమంగా అన్యాక్రాంతమైన ఆదివాసీ భూములను చట్టప్రకారం తిరిగి స్వాధీనం చేసి హక్కుదారులకు అప్పగించాలి.- ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో స్థానిక ఆదివాసీ యువతకు న్యాయం చేయాలి.

- ఆదివాసీ ప్రాంతాల రాజ్యాంగబద్ధమైన హక్కులు, రక్షణలను ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు.ఈ డిమాండ్ల సాధన కోసం 2026 అక్టోబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నా--కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ ప్రజలు, యువత, ఉద్యోగులు, ప్రజాసంఘాలు మరియు హక్కుల పరిరక్షణ కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నవ నిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, గోండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, ఏఎన్ఎస్ సోషల్ మీడియా పాయం అజయ్, కణితి విజయ్, వెంకటాపురం ఏఎన్ఎస్ మండల అధ్యక్షులు వాసం నారాయణ,తుడుం దెబ్బ వెంకటాపురం మండల అధ్యక్షులు కణితి వెంకటకృష్ణ,తలాడి ప్రసాద్, తలండి నానాబాబు, తలండి సంతోష్, మనోజ్ కుమార్, యాలం అశోక్, కనితి విజయ్, తదితరులు పాల్గొన్నారు...

రోడ్డు భద్రతే.. మన ప్రాణ రక్షణ!

- **ప్రతి వాహనదారుడు కి హెల్మెట్ తప్పనిసరి..**
- **నన్ను ధరించండి.. నిన్ను నేను కాపాడుతా హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన..**
- **ఒక హెల్మెట్ ఒక నిండు జీవితాన్ని కాపాడుతుంది..**
- **వెంకటాపురం ఎస్సై. తిరుపతి రెడ్డి..**





వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 03(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి..)

ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోనే యోగితా నగర్ గ్రామం వద్ద శనివారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ద్విచక్ర వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరాలని ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని వెంకటాపురం ఎస్ఐ తిరుపతి రెడ్డి అన్నారు. వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రతే మన ప్రాణ రక్షణ అంటూ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. వాహనదారులు . లైసెన్సు. వాహన పత్రాలు వెంట వెంట ఉంచుకోవాలని మైనర్ల కు వాహనం ఇవ్వవద్దని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తుపెటుకోవాలని మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆటోలో ఇతర వాహనాల్లో పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించరాదని ఎక్కువమంది నీ వాహనాల్లో ఎక్కించడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని దీని దృష్టిలో ఉంచుకొని ప్రతి వాహనదారుడు పోలీసుల సూచనలు పాటించాలని వెంకటాపురం ఎస్ఐ. తిరుపతి రెడ్డి అన్నారు. ఈ వాహన తనిఖీ లో సివిల్ పోలీసులు. సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు..

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం...

- **ఆపద సమయంలో ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ**
- **మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు..**

మంగపేట. ములుగు జిల్లా . అక్టోబర్ 03(సూర్యోదయ వార్త.)



ములుగు జిల్లా మంగపేట మండలంలోని శనివారం తిమ్మంపేట గ్రామంలో అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ మోదుగు బాబు గారి ప్రియసఖి క్రీస్తు శేషలు మోదుగు శ్రీలత మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు,పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి స్వయంగా వెళ్లి ఆమే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సహాయంతో దశదిన ఖర్మలకు ఒక బియ్యం బ్యాగ్ మరియు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దుర్గం నరసింహారావు,దుర్గం వెంకటేశ్వర్లు తండ్రి క్రీస్తుశేషలు దుర్గం చిన్నమల్లయ్య ఇటివల కాలంలో స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది అనంతరం వారి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఓదార్చడం జరిగింది.ఈ పరామర్శలో గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు,శ్రీ భద్రాచల సీతరామ చంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్,ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,జిల్లా యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మైప లాలయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ,ఐఎన్టియుసి మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన డైరెక్టర్ బోడ బొరయ్య,మండల నాయకులు శానం సత్యనారాయణ,ఆక సతీష్,బొంబోతుల మురళి,జంగం భానుచందర్,యగ్గడి అర్జున్,లాజర్ అయ్యగారు,గోనె నాగేశ్,దుర్గం శివప్రసాద్,దుర్గం బిక్షపతి,చిన్నపెల్లి నరసింహారావు,బోడ రామచంద్రం, గోమాసు నరసింహారావు,ముక్కెర రజనీకాంత్,బోడ శివయ్య,లొంక రాజు, పట్టేం పగిడి,బోడ భాస్కర్,గోనె అప్పారావు, రాగిరి రాజేశ్,నంది సందీప్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం...

ఆపద సమయంలో ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు..





- మంగపేట. ములుగు జిల్లా . అక్టోబర్ 03(సూర్యోదయ వార్త.)

– ములుగు జిల్లా మంగపేట మండలంలోని శనివారం తిమ్మంపేట గ్రామంలో అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ మోదుగు బాబు గారి ప్రియసఖి క్రీస్తు శేషులు మోదుగు శ్రీలత మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు,పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి స్వయంగా వెళ్లి ఆమే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సహాయంతో దశదిన ఖర్మలకు ఒక బియ్యం బ్యాగ్ మరియు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దుర్గం నరసింహారావు,దుర్గం వెంకటేశ్వర్లు తండ్రి క్రీస్తుశేషులు దుర్గం చిన్నమల్లయ్య ఇటివల కాలంలో స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది అనంతరం వారి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఓదార్చడం జరిగింది.ఈ పరామర్శలో గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు,శ్రీ భద్రాచల సీతరామ చంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్,ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,జిల్లా యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎర్ర నరేష్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మైప లాలయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ,ఐఎన్టియుసి మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన డైరెక్టర్ బోడ బొరయ్య,మండల నాయకులు శానం సత్యనారాయణ,ఆక సతీష్,బొంబోతుల మురళి,జంగం భానుచందర్,యగ్గడి అర్జున్,లాజర్ అయ్యగారు,గోనె నాగేశ్,దుర్గం శివప్రసాద్,దుర్గం భిక్షపతి,చిన్నపెల్లి నరసింహారావు,బోడ రామచంద్రం, గోమాసు నరసింహారావు,ముక్కెర రజనీకాంత్,బోడ శివయ్య,లొంక రాజు, పట్టేం పగిడి,బోడ భాస్కర్,గోనె అప్పారావు, రాగిరి రాజేశ్,నంది సందీప్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ -టీం అవగాహన...



ఏటూరు నాగారం. ములుగు జిల్లా అక్టోబర్ 03(సూర్య దయ వార్త) ములుగు ప్రతినిధి.

ములుగు జిల్లా ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీ – టీం ఆధ్వర్యంలో చట్టాలు. ర్యాగింగ్ . మహిళల భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సమ్మలాల్ మాట్లాడుతూ. విద్యార్థులను మహిళ లను ఎవరైనా వేదించిన భయభ్రాంతులకు గురి చేసిన ర్యాగింగ్ కు పాల్పడిన వెంటనే షీ టీంకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి. బాలకృష్ణ. మొరాజ్ పాల్గొన్నారు..

– మిషన్ భగీరథ ట్యాంకులు నిరుపయోగం..!

ఏడాది కాలంగా నీరు లేక అవస్థలు --
ట్యాంకుల్లో కప్పలు, చెత్తాచెదారం..

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా? అధికారుల నిర్లక్ష్యమా? గ్రామస్తుల ఆవేదన..

వాజేడు, అక్టోబర్ 03(సూర్యోదయ వార్త



ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని రాంపురం గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు ఏడాది కాలంగా నిరుపయోగంగా ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకుల ద్వారా తాగునీరు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అంతేకాకుండా ట్యాంకుల్లో కప్పలు, చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ ట్యాంకులు ఇలా నిరుపయోగంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ట్యాంకుల నిర్వహణలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా? లేక అధికారుల పర్యవేక్షణ లోపమా? అనే ప్రశ్నలు గ్రామస్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకులను శుభ్రపరిచి, వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు...

బెదిరింపులు వచ్చినా అక్రమ నిర్మాణాలపై వెనక్కి తగ్గం: సీఎంసీ కమిషనర్ జి.సృజన

సీఎంసీ పరిధిలోనీ అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని సీఎంసీ కమిషనర్ జి.సృజన స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్న సమయంలో బెదిరింపులు సైతం వస్తున్నప్పటికీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. అంజయ్య నగర్ ఘటన అనంతరం ఇప్పటివరకు 398 అక్రమ నిర్మాణాలను కూల్చి వేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని పేర్కొన్నారు.నగరంలో పెద్ద సంఖ్యలో అక్రమ నిర్మాణాలు హాస్టళ్ల కోసమే జరుగుతున్నాయని కమిషనర్ తెలిపారు. హాస్టళ్ల నిర్వహణ, నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపడతామని చెప్పారు. హాస్టళ్ల నిర్మాణంపై ప్రభుత్వం చర్చిస్తామని చెప్పారు. నగర అభివృద్ధి పనులకు ప్రస్తుతం సీఎంసీ వద్ద సరిపడా నిధులు ఉన్నాయని కమిషనర్ తెలిపారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన భారీ ప్రాజెక్టులకు అవసరమైతే అప్పులు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమన్నారు. ముఖ్యంగా వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నామని చెప్పారు. సీఎంసీ పరిధిలో వరద నీటి కాలువల నెట్ వర్క్ కు సంబంధించి డీపీఆర్ రూపొందించనున్నామని, దాని కోసం రూ. 4 వేల కోట్ల వరకు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

ప్రపంచ వారసత్వ రామప్ప శిల్పవైభవానికి విదేశీ ప్రతినిధుల ప్రశంసలు..

కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం అద్భుతమని కొనియాడిన బృందం.

వెంకటాపూర్. ములుగు అక్టోబర్ 03(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి..

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ శిల్పవైభవంపై విదేశీ ప్రతినిధులు ప్రశంసల జల్లు కురిపించారు. కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం, శిల్పుల కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు. అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 18 దేశాలకు చెందిన 28 మంది విదేశీ అధికారులు, పాత్రికేయులతో కూడిన బృందం శనివారం ములుగు జిల్లాలోని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భారత సాంకేతిక, ఆర్థిక సహకార కార్యక్రమం కింద హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ రెండు వారాల సామర్థ్య వికాస శిక్షణను నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక శిక్షణలో భాగంగా ప్రతినిధుల బృందం అధ్యయన పర్యటన చేపట్టింది.అల్జీరియా, భూటాన్, కాంబోడియా, ఈక్వడార్, ఫిజీ, ఘనా, లైబీరియా, మాల్దీవులు, మారిషస్, మొజాంబిక్, సీషెల్స్, సియెర్రా లియోన్, శ్రీలంక, టోగో, ఉజ్బెకిస్తాన్, వియత్నాం, జాంబియా, జింబాబ్వే దేశాలకు





చెందిన అధికారులు, పాత్రికేయులు ఈ బృందంలో ఉన్నారు.రామప్ప దేవాలయ సందర్శన సందర్భంగా ఆలయ విశిష్టత, ప్రపంచ వారసత్వ గుర్తింపు ప్రాధాన్యం, శిల్పుల నైపుణ్యం, నిర్మాణ పద్ధతులను ఆలయ గైడ్ విదేశీ ప్రతినిధులకు వివరించారు. భూకంపాలను తట్టుకునేలా ఇసుక పునాది సాంకేతికతను వినియోగించడం, ఆలయ గోపుర నిర్మాణంలో బరువును తగ్గించేందుకు నీటిపై తేలే తేలికపాటి ఇటుకలను ఉపయోగించడం వంటి కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం బృంద సభ్యులను ఆశ్చర్యానికి గురిచేసింది.నల్లరాతిపై సున్నితమైన నగిషీలతో చెక్కిన నిలువెత్తు శిల్పాలను, నాట్య భంగిమలతో కూడిన శిల్పాలను ఆసక్తిగా తిలకించారు. సూది బెజ్జం దూరేంత సన్నని రంధ్రాలు కలిగిన శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు వెలుగు మారినా గర్భగుడిలోని శివలింగంపై ఒకే విధంగా వెలుగు పడేలా చేసిన కాకతీయుల ఖగోళ, వాస్తు నైపుణ్యాన్ని కొనియాడారు.ప్రతి శిల్పం ఆనాటి శిల్పుల ప్రతిభను, భారతీయ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు చాటిచెప్పేలా ఉందని ప్రశంసించారు. కాకతీయుల సాంకేతిక పరిజ్ఞానం, నిర్మాణ శైలి, కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పర్యటన సమన్వయ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, పర్యాటక సమన్వయ అధికారి ధర్మా నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

నాణ్యతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి..

- **జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన::**
- **గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఐపఎస్.**

గోవిందరావుపేట అక్టోబర్ 03(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్, తాడ్వాయి మండలం మేడారం, వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామపంచాయతీల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించి, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం సకాలంలో ఖాతాల్లో జమ అవుతోందా అని ఆరా తీశారు. ఆర్థిక సాయం సకాలంలో అందుతోందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్మాణ పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని లబ్ధిదారులు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రెండవ విడతలో భాగంగా





అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బిల్లుల మంజూరు విషయంలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా, సకాలంలో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల మంజూరు కోసం లబ్ధిదారులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిగిలిన పనులను వేగవంతం చేసి, ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, హౌసింగ్ పి.డి. కృష్ణ ప్రసాద్, స్థానిక తహసీల్దార్లు, హౌసింగ్ శాఖ ఏ ఈ లు, ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు...

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలి...

- **22-A పేరుతో పేదల భూములను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలి..**
- **మేడారం అభివృద్ధికి రూ.300 కోట్లు ఎక్కడ? మంత్రి సీతక్క సమాధానం చెప్పాలి**
- **ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పీ చైర్మన్. బడే నాగజ్యోతి.**
- **మేడారం పేరు చెప్పుకుని ప్రచారం కాదు.. క్షేత్రస్థాయిలో అభివృద్ధి చూపాలి..**

తాడ్వాయి: అక్టోబర్ 03(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

– ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి హాజరయ్యారు..ఈ సందర్భంగా బడే నాగజ్యోతిలి మంత్రి సీతక్కపై, తాడ్వాయి మండల అభివృద్ధి, మేడారం భక్తుల సౌకర్యాలు, పట్టభద్రుల సమస్యలు, 22-ఏ భూముల అంశం, యూరియా కొరత తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

తాడ్వాయి మండలంలో అభివృద్ధి శూన్యం.

తాడ్వాయి మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకుండా అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం సరికాదని బడే నాగజ్యోతి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు..

మేడారం అభివృద్ధికి రూ.300 కోట్లు ఎక్కడ?

మేడారం అభివృద్ధికి వందల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారు. ముఖ్యంగా రూ.300 కోట్ల అభివృద్ధి అని చెబుతున్నప్పుడు ఆ అభివృద్ధి క్షేత్రస్థాయిలో ఎక్కడ కనిపిస్తోంది? భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఎందుకు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు?" అని మంత్రి సీతక్కను బడే నాగజ్యోతి ప్రశ్నించారు.

మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యం ఎక్కడ?

లక్షలాది మంది భక్తులు వచ్చే మేడారంలో మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యం, రవాణా వంటి ప్రాథమిక సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు..

22-ఏ పేరుతో పేదల భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

22-ఏ జాబితా పేరుతో పేదలు, రైతులు ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూముల విషయంలో అనిశ్చితి నెలకొనడం ఆందోళనకరమని బడే నాగజ్యోతిలి అన్నారు.– "పేద ప్రజలు, రైతుల భూములపై హక్కులు కోల్పోయే పరిస్థితి రాకుండా ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలి. భూముల విషయంలో ప్రజలకు న్యాయం జరిగే వరకు వారి తరఫున బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది" అని అన్నారు.

యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు...

రాష్ట్రంలో రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బడే నాగజ్యోతి అన్నారు."రైతులకు సకాలంలో ఎరువులు అందించడం ప్రభుత్వ బాధ్యత. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడే పరిస్థితి ఎందుకు వచ్చింది? రైతులకు అయూరియాను వెంటనే అందుబాటుల తీసుకురావాల– పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోస ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి బి ఆర్ఎస్ కార్యకర్త

కార్యకర్తలే పార్టీకి బలం

"పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి నిజమైన బలం. కార్యకర్తల సమస్యలను నా సమస్యలుగా భావించి వారి కోసం ఎప్పుడూ ముందుంటాను. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తాం" అని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, నుషిట్టి రమేష్, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య,మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్లు కాక లింగయ్య,రేగ నర్సయ్య, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, సర్పంచులు జజా చంద్రం, కొమరం శైలజ,ఇర్ర శివకుమార్,మాజీ సర్పంచులు చిదం బాబురావు, గొంది శ్రీధర్, గడ్డం అరుణ, గుర్రం రామా సమ్మిరెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు కోట సురేష్, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, మాజీ ఎంపీటీసీ కుక్కల శ్రీను,పార్టీ నాయకులు ఎండీ రఫిక్, వహీద్, ఆలం సమ్మారావు, ఆలం అర్జున్, చిదం సాగర్, దండగల రాజేష్, మదరి కేశవరావు, గజ్జెల నర్సయ్య, సిద్ధబోయిన వసంతరావు, మర్రి శ్యామ్ రెడ్డి,భూక్యా శ్రీను,జిడి రామారావు, గోపాలపురం సతీష్ చారి, సంకె ప్రణయ్, కోయిలకుంట్ల ప్రసాద్, లక్కవత్ ఆశోక్, నునావత్ కోటి, సహోదరు గంగసాని మహేందర్ రెడ్డి, మడ్డి నరసయ్య,మైక శేఖర్, గట్టు రాజు,నువ్వుల దేవేందర్, గోపన బోయిన కొమురయ్య,పీరీల నరేష్, తదితరులు పాల్గొన్నారు

సామాజిక న్యాయం తెలంగాణ రక్షణ సేనతోనే సాధ్యం

- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**
- **పాంచజన్య ఆశయాలతో భద్రాద్రిలో ముందుకు వెళ్తాం**
- **జిల్లా అధ్యక్షులు సముద్రాల క్రాంతి కుమార్**

కొత్తగూడెం, (సూర్యోదయ వార్త)

తెలంగాణలో సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కేవలం తెలంగాణ రక్షణ సేన ద్వారానే సాధ్యమని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సముద్రాల క్రాంతి కుమార్ అన్నారు. ఇటీవల జిల్లా అధ్యక్ష భాద్యతలు చేపట్టిన ఆయన జిల్లాకు వచ్చిన నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విద్యానగర్ నుండి ర్యాలీగా బయలుదేరి పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో అంబేద్కర్ కు పూలమాల వేసిన అనంతరం, బస్టాండ్ సెంటర్ లోని అమరవీరుల స్తూపం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరుల త్యాగాలను గుర్తు చేసి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు పాంచజన్య పథకాల అమలు కోసం రాబోయే రాష్ట్రంలో తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వ ఏర్పాటు అవసరమని



అందుకు జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో విస్తరింప చేయడమే ప్రధానంగా ముందుకు వెళ్తామన్నారు.

పాంచజన్యమే కార్యాచరణకు పునాది

తెలంగాణ రక్షణ సేన ప్రకటించిన 'పాంచజన్యం' ఐదు ప్రధాన అంశాల చుట్టూ పార్టీ కార్యాచరణను రూపొందిస్తోందని ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయాన్ని ప్రధాన లక్ష్యాలన్న ఆయన ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమతో కలిసి వచ్చే యువతకు పార్టీలో అవకాశం ఇస్తామన్నారు.

జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణం, మండలంలో పార్టీ విస్తరణకు చర్యలు తీసుకుం టామని యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులను పార్టీతో అనుసంధానం చేస్తూ కేడర్‌ను సమన్వయం చేసుకుం టామని ఆయన వెల్లడించారు. సింగరేణి కార్మికుల సమస్యలతో పాటు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, యువతకు ఉపాధి, రైతుల సమస్యలు, కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్.టియు రాష్ట్ర అధ్యక్షులు డి వీరన్న, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి చైతన్య, కార్మిక విభాగం జిల్లా నాయకులు వాంకుడోత్ రవి, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు లకావత్ సురేష్, ఇల్లందు ఇంచార్జి రామకృష్ణ, అశ్వారావుపేట ఇంచార్జి, సోడెం వెంకట్, జిల్లా నాయకులు ముసలం రామకృష్ణ,ఖలీల్, పృథ్వీ రాజ్, పవన్ నాయక్, ఆది, రాంబాబు, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

ఏటూరునాగారంలో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- సర్పంచ్ కాకులమర్రి శ్రీలత-లక్ష్మణ్ బాబు..
- వార్డు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యమే లక్ష్యం
- నాణ్యతతో రోడ్డు పనులు పూర్తి చేయాలి..
- శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సమీపంలో నూతన రోడ్డు పనులకు శ్రీకారం..





ఏటూరునాగారం, అక్టోబర్ 03:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 9వ వార్డులో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం సమీపంలో నూతన రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణంతో వార్డు ప్రజలతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు పనులను త్వరగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, ఎక్స్ ఎంపీపీ తూరం పద్మ, తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, కర్ర రవీందర్, చంద లక్ష్మీనారాయణ, కుమ్మరి చంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు...

దుర్గం స్వర్ణలత మృతికి జిల్లా ఆత్మ కమిటి చైర్మన్ చిటమట రఘు సంతాపం

- పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళి...
- కుటుంబ సభ్యులకు పరామర్శ..
- స్వర్ణలత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా..

ఏటూరునాగారం అక్టోబర్ 03:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన సోషల్ మీడియా నాయకులు హరీష్ భార్య దుర్గం స్వర్ణలత మృతి పట్ల ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనల ప్రకారం రొయ్యూరులోని స్వర్ణలత పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ స్వర్ణలత మృతి కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు తీరని లోటని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం మృతురాలి భర్త హరీష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ



డైరెక్టర్ సోదారి రామయ్య, జిల్లా నాయకులు ముక్కెర లాలయ్య, వార్డు సభ్యులు ముమ్మనేని రమేష్, సర్పంచ్ కావేరి అర్జున్, దుర్గం తిరుపతి, దుర్గం అర్జున్, రాజశేఖర్ తదితరులు పాల్గొని స్వర్ణలతకు నివాళులర్పించారు.

హరిణి మృతికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

- ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి కఠిన శిక్ష విధించాలి
- హరిణి కుటుంబాన్ని పరామర్శించిన ఏఎండీఆర్ ఫౌండేషన్ ఆదిల్



జూలూరుపాడు/ కొత్తగూడెం (సూర్యోదయ వార్త)

హరిణి మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఏఎండీఆర్ ఫౌండేషన్ ప్రతినిధి ఎండి ఆదిల్ డిమాండ్ చేశారు. హరిణి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిల్ మాట్లాడుతూ.. హరిణి కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ వంతు అండగా ఉంటామని తెలిపారు. కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి, నిందితుడిపై పటిష్టమైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయాలని కోరారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఏఎండీఆర్ ఫౌండేషన్ ముందుంటుందని ఆదిల్ స్పష్టం చేశారు. ఘటనపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యల ద్వారా భరోసా కల్పించాలని కోరారు. హరిణి సోదరి ఉన్నత చదువులకు తమ ఫౌండేషన్ అండగ ఉంటుందని, భవిష్యత్ లో వాళ్ళ కుటుంబానికి ఎటువంటి ఆర్థిక భరోసా కావాలన్న తాము అండగ ఉంటామన్న ఆయన హరిణి ఘటనలో ఎటువంటి న్యాయ పరమైన సహకారం చేసేందుకు తమ బృందం సిద్ధంగా ఉందన్నారు.

కంచె చేను మేసితే.. కాపలాదారుడు ఎవరి కోసం?

- ఏజెన్సీ భూములపై అక్రమ నిర్మాణాల జాతర....
- అధికారుల మౌనం ఎందుకు?.చట్టం పుస్తకంలో.. నిర్మాణాలు రోడ్డుపై..
- అధికారులు మాత్రం కార్యాలయంలోనా?.
- -తుడుం దెబ్బ ఏటూరునాగారం మండల అధ్యక్షులు తాటి నీలాద్రి డిమాండ్.

ఏటూరునాగారం సెప్టెంబర్ 03:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి..)

ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘణపురం వై జంక్షన్ పరిసరాల్లో ఏజెన్సీ భూముల వినియోగం, భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు, భారీ నిర్మాణాలపై వస్తున్న ఆరోపణలు ఇప్పుడు అధికార యంత్రాంగం పనితీరుపైనే తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తాటి నీలాద్రి అన్నారు.“ఒక గుంట భూమి రూ.30 లక్షలకు అమ్ముకోండి.. రూ.50 లక్షలతో భవనాలు కట్టుకోండి.. రిజిస్ట్రేషన్లు చేసుకోండి.. వ్యాపారాలు చేసుకోండి.. మీ జోలికి ఎవరూ రారు” అనే వ్యంగ్య వ్యాఖ్య చేయాల్సిన పరిస్థితి ఏజెన్సీలో ఎందుకు ఏర్పడిందో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములను కాపాడేందుకు చట్టాలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ భూముల బదలాయింపులు లేదా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తే అధికారులు ఫైళ్లు తిప్పుతారా.. లేక క్షేత్రస్థాయిలోకి వచ్చి వాస్తవాలు పరిశీలిస్తారా? అని ప్రశ్నించారు.“చట్టం పుస్తకంలో.. నిర్మాణాలు రోడ్డుపై.. అధికారులు మాత్రం కార్యాలయంలోనా?”ఆకులవారి ఘనపురం వై జంక్షన్‌కు ఇరువైపులా రహదారి వెంట భూముల వినియోగం, నిర్మాణాల అనుమతులు, భవన నిర్మాణ నిబంధనలు, భూముల రికార్డులు, రిజిస్ట్రేషన్లను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య నిర్మాణాలు, భవిష్యత్తులో అపార్ట్‌మెంట్లు నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉంటే సంబంధిత శాఖలు “అనుమతులు ఉన్నాయా? భూమి చట్టబద్ధంగా బదలాయింపయ్యిందా? నిర్మాణానికి అనుమతి ఎవరు ఇచ్చారు?”



అనే మూడు ప్రశ్నలకు బహిరంగంగా సమాధానం చెప్పాలని అన్నారు.

ఆదివాసీ భూమికి చట్టం.. డబ్బున్నవారి భూమికి మినహాయింపా?’

ఏజెన్సీ ప్రాంతంలో ఒక సాధారణ ఆదివాసీ తన భూమి సమస్యతో ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే, ఆర్థికంగా బలమైన వ్యక్తులు భారీ ఆస్తులు సమకూర్చుకుంటున్నారనే ఆరోపణలు రావడం అత్యంత తీవ్రమైన విషయమని అన్నారు. 1/70 నిబంధనలు, పెసా, ఐదవ షెడ్యూల్ వంటి పరిరక్షణలు కేవలం ప్రభుత్వ పత్రాల్లో కనిపించడానికి కావని, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. భూముల బదలాయింపులు చట్టవిరుద్ధమని తేలితే వాటిని రద్దు చేసి, ప్రభుత్వ భూములు లేదా ఆదివాసీ హక్కులకు సంబంధించిన భూములైతే వాటిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

- రాజకీయ పలుకుబడి ఉంటే చట్టం కనిపించదా?

– ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు లేదా భూముల వ్యవహారాల వెనుక రాజకీయ ప్రభావం ఉందనే ఆరోపణలు ఉంటే వాటిని కూడా అధికారులు విచారించాలని అన్నారు.“అధికారంలో ఉన్నవారు ఎవరైనా సరే.. చట్టం ముందు అందరూ సమానమే. రాజకీయ అండ ఉందనే ఆరోపణలు నిజమైతే ఆ అండ ఎవరిది? ఎవరెవరు ఒత్తిడి చేస్తున్నారు? ఎవరి ప్రయోజనాల కోసం అధికారులు మౌనం పాటిస్తున్నారు?” అనే అంశాలపై ఉన్నతస్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు..

– ఆదివాసీల గొంతు బలహీనమైతే.. భూములు ఎవరివి అవుతాయి?.

– ఆదివాసీలను మద్యం మత్తులో ఉంచడం, వారి హక్కులపై అవగాహన లేకుండా చేయడం, ప్రశ్నించే వారిపై ఒత్తిళ్లు లేదా కేసులు పెట్టించడం వంటి ఆరోపణలు ఎక్కడైనా ఉంటే పోలీసులు, ఎక్సైజ్, రెవెన్యూ, ఐటీడీఏ అధికారులు సంయుక్తంగా విచారణ చేయాలని కోరారు. హక్కుల కోసం ప్రశ్నించే ఆదివాసీలపై కేసులు నమోదవుతున్నాయనే ఆరోపణలు నిజమైతే వాటిపైనా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని అన్నారు.



అధికారులకు 10 సూటి ప్రశ్నలు:.

ఆకులవారి ఘనపురంలో భూముల క్రయవిక్రయాలపై ప్రత్యేక తనిఖీ జరిగిందా?వై జంక్షన్ పరిసరాల్లో ఉన్న నిర్మాణాలన్నింటికీ చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా?లిబహుళ అంతస్తుల నిర్మాణాలకు ఏ శాఖ అనుమతులు ఇచ్చింది.భూముల యాజమాన్య రికార్డులను అధికారులు పరిశీలించారా?ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధమైన బదలాయింపులు జరిగితే ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు? అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తేలితే ఎన్ని నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగాయా?రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్ల కారణంగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలపై విచారణ చేస్తారా?ఆదివాసీల భూముల రక్షణకు ప్రత్యేక తనిఖీ నిర్వహిస్తారా? మొత్తం భూముల వ్యవహారంపై సమగ్ర నివేదికను ప్రజల ముందుంచుతారా?అభివృద్ధి పేరుతో ఏజెన్సీ రూపురేఖలు మార్చడం కాదు.. ముందుగా ఏజెన్సీ హక్కులను కాపాడాలి”ఆకులవారి ఘనపురం అభివృద్ధి చెందడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే అభివృద్ధి పేరుతో ఆదివాసీ భూముల హక్కులు, ఏజెన్సీ చట్టాలు, రాజ్యాంగ పరిరక్షణలు బలహీనపడకూడదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తాటి నీలాద్రి స్పష్టం చేశారు. వై జంక్షన్ పరిసరాల్లోని భూములు, నిర్మాణాలు, రిజిస్ట్రేషన్లు, అనుమతులపై ఉన్నతస్థాయి అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు..

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

ఏటూరు నాగారం. ములుగు జిల్లా. అక్టోబర్ 03
(సూర్యోదయ వార్త) ములుగు ప్రతినిధి .

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యం, సురక్షితమైన వసతులు, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు. వరంగల్ డీటీడీఓతో కలిసి పీఓ లెనిన్ వత్సల్ టోప్పో వరంగల్ జిల్లాలోని ముదుచెక్కలపల్లి, వర్ధన్నపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలను సందర్శించి పాఠశాలల్లోని విద్యా బోధన, విద్యార్థుల అభ్యసన స్థాయి, ఆరోగ్య సదుపాయాలు, వసతులు, మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రెండు ఆశ్రమ పాఠశాలల్లోని తరగతి గదులు, డార్మిటరీలు, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, హెల్త్ రూమ్‌లను పీఓ స్వయంగా పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠ్యాంశాలపై అవగాహన, అభ్యసన స్థాయి, నోట్‌బుక్స్ నిర్వహణ తదితర అంశాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకునేలా వారి స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలల్లోని లైబ్రరీలను పరిశీలించిన పీఓ, అందుబాటులో ఉన్న పుస్తకాలు, విద్యార్థులు వాటిని వినియోగిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. విద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించేలా లైబ్రరీలను మరింత సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సైన్స్ ల్యాబ్‌లలో ప్రయోగ పరికరాలు, సామగ్రి వినియోగంపై వివరాలు తెలుసుకుని, విద్యార్థులకు ప్రయోగాత్మక అవగాహన కల్పించేందుకు ల్యాబ్‌లను సద్వినియోగం చేయాలని తెలిపారు.అలాగే కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి, అందుబాటులో ఉన్న కంప్యూటర్లు, డిజిటల్ పరికరాలు, వాటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేలా కంప్యూటర్ ల్యాబ్‌లను వినియోగించుకోవాలని సూచించారు.హెల్త్ రూమ్‌లను కూడా పీఓ ప్రత్యేకంగా పరిశీలించారు. తరగతి వారీగా విద్యార్థుల ఆరోగ్య వివరాలు, రోజువారీ ఆరోగ్య పరీక్షల నమోదు, అందుబాటులో ఉన్న మందులు, వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా సమీపంలోని పీహెచ్‌సీలతో సమన్వయం చేసుకోవాలని నాచించారు....పాఠశాలల డార్మిటరీలు మరియు ఇతర మౌలిక వసతులను పరిశీలించిన పీఓ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.







ముదుచెక్కలపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు పీఓ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన పీఓ ఏఈ (ట్రైబల్ వెల్ఫేర్) విశాల్ రెడ్డి పాఠశాలను పరిశీలించి అవసరమైన అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు.అదేవిధంగా వర్ధన్నపేట ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డ్రైనేజీ సమస్యను హెచ్ఎం, వార్డెన్ పీఓ దృష్టికి తీసుకురాగా, సంబంధిత ఏఈ (ట్రైబల్ వెల్ఫేర్) శంకర్ మున్సిపాలిటీ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని పీఓ ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక మరియు ఇతర సహపాఠ్య కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని పీఓ సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అదనపు శ్రద్ధ అవసరమైన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు తెలిపారు.రెండు ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న ప్రతి సదుపాయం సమర్థవంతంగా వినియోగించబడేలా హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, భద్రత మరియు సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు..

బస్ షెల్టర్ కోసం ఎదురుచూపులు!

- అవసరం లేని చోట్ల హంగు ఆర్భాటాలు..
- రద్దీ ప్రాంతంలో కనీస సౌకర్యాలు కరువు
- సుజాతనగర్ మెయిన్ రోడ్డుకు మోక్షమెప్పుడు?
- ఎండైనా.. వానైనా.. రోడ్డుపైనే ప్రయాణికుల నిరీక్షణ

సుజాతనగర్, అక్టోబర్ 3 (సూర్యోదయ వార్త)

సుజాతనగర్ మెయిన్ రోడ్.. చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాన రాకపోకల మార్గం. నిత్యం వందలాది మంది ఈ మార్గం గుండా కొత్తగూడెం, ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఉద్యోగాలు, విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం బస్సులపై ఆధారపడే ప్రజలకు మాత్రం ఇక్కడ కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

బస్సు కోసం.. రోడ్డుపైనే నిరీక్షణ

మెయిన్ రోడ్డుపై బస్సు కోసం వేచి ఉండేందుకు ఒక్క బస్ షెల్టర్ కూడా లేకపోవడంతో ప్రయాణికులు ఎండలో, వర్షంలో రోడ్డుపక్కనే నిలబడాల్సి వస్తోంది. బస్సు ఎప్పుడు వస్తుందో తెలియక గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేదు

ప్రయాణికుల కోసం కనీసం మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు, వృద్ధులు ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ప్రజా రవాణా ప్రధాన కేంద్రంగా ఉన్న ప్రాంతంలో ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అవసరం ఉన్న చోటే ఎందుకు నిర్లక్ష్యం?

ప్రయాణికుల అవసరం పెద్దగా లేని ప్రాంతాల్లో సైతం హంగు ఆర్భాటాలతో బస్ షెల్టర్లు నిర్మిస్తున్న అధికారులు.. నిత్యం రద్దీగా ఉండే సుజాతనగర్ మెయిన్ రోడ్డును ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనలో ప్రాధాన్యత క్రమాన్ని అధికారులు పునఃపరిశీలించాలని కోరుతున్నారు.

అధికారుల దృష్టికి ఎన్నిసార్లు?

బస్ షెల్టర్ అవసరాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు చెబుతున్నారు. కేవలం హామీలతో కాకుండా, స్థలాన్ని పరిశీలించి తక్షణమే నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

తక్షణమే చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా పరిశీలించి సుజాతనగర్ మెయిన్ రోడ్డుపై ప్రయాణికులకు అనువైన ఆధునిక బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సౌకర్యం వంటి కనీస వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అధికారులు ఇకనైనా స్పందిస్తారా? లేక మరోసారి హామీలకే పరిమితమవుతారా? అనేది వేచి చూడాల్సిందే.